

19 సూర్య

www.suryaa.com

వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,25 డిశంబర్ 2025

8 పేజీలు


## ప.గో. జిల్లాలో పందాలకు

# సిద్ధమవుతున్న కోళ్లు - బరులు





**భీమవరం,మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండగ వచ్చిందంటేచాలు.గోదావరిజిల్లాల కళే మారి పోతుంది. మరీ ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో 'కోడి పందాలు' లేని సంక్రాంతిని ఊహించలేం. చట్టపరమైన ఆంక్షలు ఎన్ని ఉన్నా,ఈ సంప్రదాయ క్రీడ కోసం పందెం రాయుళ్లు ,నిర్వాహకులు నెలల ముందు నుంచేభారీ ఏర్పాట్లు చేస్తున్నారు. భీమవరం, వీరవాసరం,ఉండి,ఆకివీడువంటి ప్రాంతాలు ఇప్పటికే పందెం కోళ్ల కూతలతో కోలాహలంగా మారాయి.ఈ నేపథ్యంలో అసలుఈకోళ్లను ఎలా పెంచుతారు .కుక్కుట శాస్త్రం ఏం చెబుతోంది. వంటి ఆసక్తికర విషయాలపై స్పెషల్ రిపోర్ట్.

**- పందెం కోళ్ల పెంపకం : ఇది ఒక 'రాజభోగం' -** సాధారణ కోళ్లలా కాకుండా, పందెం కోళ్ల పెంపకం అత్యంత ఖరీదైన వ్యవహారం. వీటిని కేవలం ఒక జీవిలా కాకుండా, ఒక యోధుడిలా


- తరువాయి 2లో..

## పేదల ఆరోగ్యానికి

# పూర్తి భద్రత కల్పిస్తున్న ప్రభుత్వం

**- సుమారు రూ.3.24లక్షల సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన మంత్రి 'కొలుసు'**

**ఆగిరపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధికృష్ణవరం గ్రామానికి చెందినజి,శశాంక్‌కుటుంబానికి సుమారు రూ. 2. 24. 100లక్షలు,వట్టిగుడిపాడు గ్రామానికి చెందిన కె,తిరుపతిరావు కుటుంబానికి సుమారు. రూ. 1లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి ఏల్వోసి చెక్కును మంగళవారం మంత్రి కొలుసు పార్ధసారధి అందజేశారు. ఈసందర్భంగా మంత్రిసారధి మాట్లాడు తూ ఆపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రిసహాయ నిధి ,అండగా నిలుస్తుందని రాష్ట్రగృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో ఏఒక్క పేదవాడు డబ్బులు లేక వైద్యానికి దూరం కాకూడదని ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. రాష్ట్ర పేద ప్రజలపూర్తి ఆరోగ్యభద్రతకూటమి ప్రభుత్వాని దని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం వైద్యాన్ని తుంగలో తొక్కిందని ఒక్కరికి కూడా ముఖ్యమంత్రి



సహాయ నిధి నుండి 1రూ. అయినా అందించలేదని అన్నారు. చెక్కులు అందుకున్నబాధిత కుటుంబ సభ్యులుతాము హాస్పటల్లో చికిత్స చేయించుకుని ఆర్ధికంగా ఇబ్బంది పడుతున్నామని, మెరుగైన వైద్యం వేయించు కోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కొంత ఆర్ధిక సహాయం మంజూరు చేయమని మంత్రిని అడుగగామంత్రి

- తరువాయి 2లో..

# మహిళల ప్రాజెక్టుల అభివృద్ధికి విద్యార్థుల భాగస్వామ్యం



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎస్. హెచ్. జి మహిళలచే నెలకొల్పిన వివిధ ప్రాజెక్టుల అభివృద్ధికి ఊతమిచ్చేలా యువవిద్యార్థుల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం విష్ణు కాలేజీ ఎంబీఏ.,సాఫ్ట్ వేర్ విద్యార్థులతో సమావేశమై జిల్లాలో ఎస్‌హెచ్‌జి మహిళలచే నెలకొల్పిన చాక్లెట్ ఫ్యాక్టరీల అభివృద్ధికి దోహదపడేలా మార్కెటింగ్,బ్రాండింగ్, ఆకర్షణీయమైన ప్యాకింగ్ బాక్సులు తయారీ,తదితర విషయాలపై వినూత్న ఆలోచనలను,ప్రాజెక్టులను రూపొందించాల్సిందిగాసూచించారు. ఉండి మండలం మహాదేవపట్నం నందు స్లో బీన్,తాడేపల్లిగూడెం నందు చాకో టెయిల్ చాక్లెట్ ఫ్యాక్టరీలను ఒక్కొక్క యూనిట్ రూ. 35లక్షలవ్యయంతో జిల్లా యంత్రాంగం ప్రోత్సాహంతో ఎస్‌హెచ్‌జి మహిళలతో నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ ఫ్యాక్టరీల నందు తయారు చేసే చాక్లెట్లు జిల్లాలో పండిస్తున్న

- తరువాయి 2లో..

# కొల్లేరు ఉత్సవానికి ఏర్పాట్లు చేయండి

**- విదేశీ వలస పక్షులు వచ్చే సమయంలో అందరూ తిలకించేలా చూడాలి**





**ఏలూరు,మేజర్‌న్యూస్:**కొల్లేరు ప్రాంతంలో 'కొల్లేరు ఉత్సవాన్ని' ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో బుధ వారం 'కొల్లేరు ఉత్సవం' ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతానికి ప్రస్తుతం విదేశాలనుండి వివిధ రకాల వలస పక్షులు వచ్చే సమయమని, వాటిని ఆసక్తిగల వారందరూ తిలకించేలారెండురోజులపాటు 'కొల్లేరు ఉత్సవాన్ని' నిర్వహించాలని,

- తరువాయి 2లో..

# కోండ్రుకోట నిర్వాసితులతో కేంద్ర బృందం భేటీ

**- కాలనీని సందర్శించి,ప్రజలతో సమావేశమైన టీమ్ లీడర్ యోగేష్ పైతంకర్**





**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం మండలం కోండ్రుకోట గ్రామంలో బుధవారం పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాసితులు కాలనీ సందర్శన, పాఠశాల, అంగన్వాడి సెంటరు, సచివాలయం, అదిసేవా కేంద్ర పరిశీలన,అనంతరం నిర్వాసితులతో సమావేశాన్ని టీమ్ లీడర్ యోగేష్ పైతంకర్

- తరువాయి 2లో..

# దేశ రక్షణలో అమరుడైన జవాన్ రాజశేఖర్‌కు స్వగ్రామంలో కన్నీటి వీడ్కోలు





**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** ఆలమూరు గ్రామానికి చెందిన అమర జవాన్ రాజశేఖర్ భౌతికకాయం స్వగ్రామానికి చేరుకోవడంతో గ్రామమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువు లు కన్నీటి పర్యంతమయ్యారు. దేశ రక్షణలో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో రఫ్టింగ్ బోట్ బోల్తా పడిన ఘటనలో జవాన్ రాజశేఖర్ అమరుడయ్యారు. ఆయన భౌతికకాయాన్ని ఆలమూరు గ్రామానికి తీసుకురాగా, ఖండవల్లి, పెనుగొండ, మార్టేరు గ్రామాల మీదుగా భారీర్యాలీగా అంతిమయాత్ర కొన సాగింది. ఈ అంతిమయాత్రలో స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పాల్గొని అమర జవాన్‌కు ఘన నివాళులు అర్పించారు. యాత్రలో తోటిజవాన్లు,

- తరువాయి 2లో..

# ప.గో. జిల్లాలో పందాలకు సిద్ధమవుతున్న కోళ్లు - బరులు

**మొదటిపేజి తరువాయి**

తీర్చిదిద్దుతారు. వీటికి రోజువారీ ఆహారంలో బాదం, పిస్తా, జీడిపప్పు, ఖర్జూరంతో పాటు ఉడికించిన కోడిగుడ్లు, మటన్ కీమా అందిస్తారు. శక్తి కోసం విటమిన్ మందులు,కాల్షియంసప్లిమెంట్లను కూడా ఇస్తారు. పుంజులకు కండరాల బలం కోసం ప్రత్యేక వ్యాయామాలు ఉంటాయి. వీటిని నీటిలో ఈత కొట్టించడం, పరుగు తీయించడం చేస్తారు. అంతేకాక, నువ్వుల నూనెతో మర్దన చేసి కండలు గట్టిపడేలా చూస్తారు.

**– కోడిపుంజుల రకాలు –**పందెం బరిలో నిలిచే కోళ్ల రంగును బట్టి, జాతిని బట్టి వివిధ రకాలుగా ఉంటాయి.పశ్చిమ గోదావరిలో ఎక్కువగా కనిపించే ప్రసిద్ధ రకాలు:డేగ: ఎరుపు రంగు ఈకలు కలిగినవి. ఇవి చాలా ఆకర్షణీయంగా, దూకుడుగా ఉంటాయి.కాకి: నలుపు రంగు ఈకలు కలిగిన పుంజు.నెమలి: నెమలి రంగు పోలికలతో ఉండేవి.పర్ల:మెడపై నలుపు,తెలుపుమచ్చలు ఉండేవి. సీతువ:తెల్లనిఈకలు కలిగినవి.పూల: రకరకాల రంగుల మిశ్రమంతో ఉండే పుంజులు.రసాంగి, కౌజు, మైలా వంటివి కూడా ప్రసిద్ధమైనవే.కుక్కుట శాస్త్రం గెలుపు సూత్రంపందెం వేసేవారు కేవలం కోడి బలాన్ని మాత్రమే నమ్మకోరు, "కుక్కుట శాస్త్రాన్ని" ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఇది పురాతన కాలం నుంచి వస్తున్న ఒక నమ్మకం.నక్షత్ర బలం: ఆ రోజు ఉన్న నక్షత్రం, తిథిని బట్టి ఏ రంగు కోడి గెలుస్తుందో ఈ శాస్త్రం చెబుతుంది. ఉదాహరణకు, ఒక నక్షత్రం ఉన్నప్పుడు 'డేగ'పై 'కాకి' గెలవవచ్చు, లేదా మరొక సమయంలో 'నెమలి'దే పైచేయి కావచ్చు.రోజును కొన్ని జాములుగా విభజించి,ఏ జాములో ఏ రంగు కోడికి ఆధిపత్యం ఉంటుందో చూసుకుని పందెం కాస్తారు. పందెం వేసే ముందు తమ కోడి రంగు ఆ సమయానికి అనుకూలంగా ఉందో లేదో సరిచూసుకుంటారు.

**– ఆకాశన్నంటుతున్న కోడిపుంజుల ధరలు –**

సంక్రాంతి దగ్గర పడుతుండటంతో కోడిపుంజుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉన్నాయి.సాధారణ పందెం కోడి ధర రూ. 20వేల నుండి రూ. 50వేలు వరకు పలుకుతోంది.జాతి కోళ్లు, పలు పందాల్లో గెలిచిన రికార్డు ఉన్న పుంజుల ధర రూ. 1 లక్ష నుండి రూ. 3 లక్షల వరకు కూడా ఉంది. కేవలం రాష్ట్రం నుంచే కాకుండా, తమిళనాడు, కరా?టకల నుంచి కూడా ప్రత్యేక జాతి కోళ్లను ఇక్కడికి దిగుమతి చేసుకుంటున్నారు.కొంతమంది యువత కోడిపుంజులను పెంచడం వారి వృత్తిగా చేసుకొని ఆదాయాన్ని గడిస్తున్నారు. సంస్కృతి పేరుతో జరిగే ఈ పందాల్లో కోట్ల రూపాయలు చేతులు మారుతుంటాయి. కోర్టులు, పోలీసులు ఆంక్షలు విధిస్తున్నప్పటికీ, పశ్చిమ గోదావరిలో సంక్రాంతి అంటే కోడి పందాలు అనే ఆచారం బలంగా నాటుకుపోయింది. ఏది ఏమైనా, ఈ పండగ మూడు రోజులు గోదావరి జిల్లాలో కోలాహలంగా కోడిపందాలు జరగడం ఖాయం.

# కోండ్రుకోట నిర్వాసితులతో కేంద్ర బృందం భేటీ

**మొదటిపేజి తరువాయి**

నిర్వహించారు. టీమ్ లీడర్‌తో పాటు బృందం సభ్యులు యం.రఘు రామ్,సి.వి. సుబ్బయ్య, యం.రమేష్ కుమార్, కె.శంకర్,యం.రవి, శివ ప్రసాదు, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు అండ్ ఎక్స్ అఫీషియో జాయింట్ కలెక్టర్ వి.అభిషేక్ , జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర బృందం టీమ్ లీడర్ యోగేష్ పైతంకర్ మాట్లాడుతూ పోలవరం మండలం కోండ్రుకోట పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాసితులు కాలనీ ఈరోజు సందర్శించామని, పాఠశాల, అంగన్వాడి సెంటరు, సచివాలయం, అదిసేవా కేంద్ర పరిశీలించామని అన్నారు. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న తీరును గమనించామని, స్వయంగా నిర్వాసితులను అడగగా వారు చెప్పిన సమాధానంతో సంతృప్తి చెందామని అన్నారు. పాఠశాల, అంగన్వా డి కేంద్రంలో నిర్వాసిత విద్యార్థులకు, పిల్లలకు అందుతున్న విద్య, పౌష్టికాహారం అందించుట పరిశీలన చేశామన్నారు. చిన్నారి వయస్సు తగ్గ బరువు ఉన్నది, లేనిది స్వయంగా కాటా వేయించి సంతృప్తిని వ్యక్తం చేశామని అన్నారు. గ్రామ సచివాలయంలో నిర్వాసితులకు, ప్రజలకు అందుతున్న సౌకర్యాలను గమనించామని, ఏటువంటి సౌకర్యాలు అందిస్తున్నారని ఉద్యోగులను అడిగి తెలుసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు అండ్ ఎక్స్ అఫీషియో జాయింటు కలెక్టరు వి.అభిషేక్ , జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ఆర్డీవో యం.వి.రమణ, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, డిఆర్డీఏ పిడి ఆర్. విజయరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి ఏ.వి. సుబ్బరాయన్, తహశీల్దారు బి.సాయిరాజు, యంపీడివో పి. శ్రీనివాసబాబు, గిరిజన సంక్షేమ డిఇ యం.శ్రీనివాస రావు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ డిప్యూటీ తహశీల్దారు యం. మధుభారతి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన నాయకులు, నిర్వాసిత కుటుంబాలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# వాహనం అదుపు తప్పి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**మండవల్లి /కైకలూరు, మేజర్ న్యూస్,** ముదినేపల్లి మండలం, వడాలి గ్రామానికి చెందిన మట్టా ఏడుకొండలు తండ్రి సత్యనారాయణ (36) స్క్రాప్ వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు ఇతను తాడేపల్లిగూడెం సమీపంలోని జగన్నాధపురం గ్రామంలో నివాసం ఉంటున్న తన భార్యను తీసుకు వెళ్ళటానికి గాను వడాలి గ్రామం నుండి తన మోటార్ సైకిల్‌పై మండవల్లి వైపు బయలుదేరాడు. మార్గమధ్యలో కానుగోలు గ్రామ పరిధిలోని నేషనల్ హైవే( ఎన్ హెచ్ – 165) వద్ద సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో, అకస్మాత్తుగా ఒక కుక్క అతని మోటార్ సైకిల్‌కు అడ్డుగా రావడంతో దాన్ని తప్పించబోయే క్రమంలో వాహనం అదుపుతప్పి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఒక వ్యక్తిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సదరు వ్యక్తి మోటార్ సైకిల్‌తో సహా కింద పడిపోవడంతో, అతనికి తల ఎడమ ప్రక్కన కనితి వద్ద తీవ్రమైన రక్తగాయం ఏర్పడి అధిక రక్తస్రావం జరిగింది. ప్రమాదాన్ని గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే 108 అంబులెన్స్‌లో గాయపడిన వ్యక్తిని గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ డాక్టర్ పరిశీలించి అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి అన్నయ్య సత్య శివప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండవల్లి పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# తల్లి తండ్రులని కోల్పోయిన పిల్లలు

**– వారిని ఓదార్చిన నియోజకవర్గ బిసి నాయకులు**



**మండవల్లి /కైకలూరు, మేజర్ న్యూస్,** మండవల్లి, కానుకోల్లు గ్రామానికి చెందిన పల్లికారుల కుటుంబానికి చెందిన పాలెపు నాగేశ్వరరావు పెద్దకుమారుడు.. పాలేపు వెంకన్న, కోడలు గృహిణి.. వీరికి ఇద్దరు అడపిల్లలు ఒక మగ పిల్లవాడు. వీరిలో పెద్ద కుమార్తె దీపిక విజయవాడ లో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతుండగా ఇటీవల ఆదివారం కావడంతో పిల్లను చూసి వద్దామని మోటార్ సైకిల్ మీద బయలుదేరిన భార్యభర్తలు ఇద్దరు.. గుడివాడ టూ విజయవాడ రూటులో. కోమటిగుంట లాకుల దగ్గర్లో వెనుక నుంచి వచ్చిన కారు డీ కొట్టడంతో బలంగా గాయాలై ఉన్న ఇద్దరిని విజయవాడ అసుపత్రి కి తరలించగా ఆదే రోజు. పాలేపు వెంకన్న చనిపోవగా అతిని చితిమంట అరకముందే. భార్య గృహలక్ష్మి కూడ చనిపోవడంతో ఆ గ్రామం మొత్తం ఉలిక్కిపడింది..ఆ ముగ్గురు పిల్లలు ఆనాదులగా మారడం అందరి మనస్సులను కలచి వేసింది.ఆ వార్త తెలుసుకున్న కైకలూరు నియోజకవర్గ జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు ఈ రోజు తల్లిని తండ్రిని ఒక్క సారే కోల్పోయి అనధాలుగా మారిన ఆ ముగ్గురు పిల్లలకు నియోజకవర్గ బిసి నాయకులు ధైర్యం చెప్పి మేము ఉన్నాము ఆనే బరోసా ఇచ్చి పరామర్శించారు.

ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగునేని వరప్రసాద్ మాట్లాడుతూ..ఈకుటుంబం గత20 సంవత్సరాలు గా తెలుసని,నాకూ వ్యక్తి గతంగా ఎంతో అప్తుల అని.వారికి ఇలాంటి ఆపదరావడం చాలా దురదృష్టకరంగా బావిస్తున్నాని అన్నారు.పిల్లలుకు న్యాయం జరిగే వరకు..వారికి..వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కట్టా గోపి.. ప్రధాన కార్యదర్శి. బలే చిరంజీవి.. నియోజకవర్గ ఎస్సీ నాయకుడు జక్కుల విజయ్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి పూర్తి భద్రత కల్పిస్తున్న ప్రభుత్వం

**మొదటిపేజి తరువాయి**

తక్షణమే స్పందించి, చెక్కును మంజూరుచేయించి, బాధిత కుటుంబానికి అందజేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు గతంలో వైద్యం చేయించుకొని ఉన్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధికి అర్జీ చేసుకోవచ్చని అన్నారు. గతంలో వైద్యం చేయించు కున్న వారు వైద్యం చేయించు కున్న బిల్లులనుమా కార్యాలయంలోఅందజేస్తే, ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థికసహాయం వెంటనే అందజేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిసి గంప నాగరాజు,గ్రామ సర్పంచ్లు మసిముక్కు గంగరాజు, పిన్నిబోయిన చింతారావు,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ప్రాజెక్టుల అభివృద్ధికి విద్యార్థుల భాగస్వామ్యం

**మొదటిపేజి తరువాయి**

కోకో బీన్స్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. తద్వారా కోకో పంట రైతులకు కూడా ప్రోత్సాహంగా ఉండేలా ఆలోచన చేయడం జరిగిందన్నారు. ఈ చాక్లెట్ కంపెనీలలో ఉత్పత్తి చేస్తున్న చాక్లెట్లు న్యాచురల్ గా ఏటువంటి హానికరమైన పదార్థాలను వినియోగించకుండా పరిశుభ్రమైన వాతావరణంలో ఎంతో రుచికరంగా తయారు చేస్తున్నారని,దీనిలో వినియోగించే షుగర్ మోతాదు కూడా చాలా తక్కువ స్థాయిలో ఉంటుందన్నారు. తొలుత ఈరెండు ఫ్యాక్టరీలను క్షేత్రస్థాయిలో సందర్శించి అవసరమైన బ్రాండింగ్,ఈ కామర్, ఆన్లైన్లో ఉంచేందుకు సాఫ్ట్వేర్,మార్కెటింగ్ కల్పించేం దుకు మీ వినూత్నమైన ఆలోచనలతో డ్రాఫ్ట్ ను తయారు చేసి అందివ్వాలని సూచించారు. జిల్లాలో ఏ వేడుక జరిగిన స్థానికంగా తయారైన చాక్లెట్లు బహుమతిగా వినియోగించేంత ఆకర్షణీయమైన డిజైనింగ్, ప్యాకింగ్, తదితర అంశాలపై దృష్టి పెట్టి ప్రాజెక్టులను రూపొందించి అందించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, భీమవరం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ వర్మ, ఎంబీఏ, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొల్లేరు ఉత్సవానికి ఏర్పాట్లు చేయండి

**మొదటిపేజి తరువాయి**

అందుకు అనువైన తేదీలను నిర్ణయించాలని,ఇందుకు సంబంధించి తీసుకోవలసిన చర్యలపై జిల్లా అధికారులతో కమిటీ ని ఏర్పాటుచేసి,వెంటనేప్రతిపాదనలు సమర్పించాల న్నారు. 'కొల్లేరు ఉత్సవం' సమయంలో పక్షులు చూడడం, బైనాక్యులర్స్ ఏర్పాటు, బోటింగ్, తదితర కార్యక్రమాలకు వచ్చే ప్రజలను అంచనా వేసి, అందుకు అనువైన ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.కొల్లేరు ఉత్సవం' లో పాల్గొన్న అనంతరం వెళ్లేందుకు దగ్గరలోని దేవాలయాలు, పర్యటక కేంద్రాల వివరాలతో 'టూరిజం సర్క్యూట్' వివరాలను కార్యక్రమంలో పాల్గొనే వారికి అందుబాటులో ఉంచాలన్నారు. పర్యాటకుల సంఖ్యకు తగినవిధంగా ఫుడ్ కోర్ట్ లు, స్టాల్స్, ఏర్పాటుచేయాలని అదేవిధంగా త్రాగునీరు,టాయిలెట్ల ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, డిఎఫ్ఓ విజయ, పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ సిహెచ్ .పవన్ కుమార్, పర్యాటకాభివృద్ధి సంస్థ ఈఈ రెడ్డి, జిల్లా పర్యాటకాభివ ృద్ధి అధికారి పట్టాభిరామయ్య,ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేశ రక్షణలో అమరుడైన జవాన్ రాజశేఖర్‌కు స్వగ్రామంలో కన్నీటి వీడ్కోలు

**మొదటిపేజి తరువాయి**

పోలీస్ అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పాంజలులతో నివాళులర్పించారు. దేశభక్తి నినాదాలు మార్గమంతా మారు మోగాయి. ఆర్మీ అధికార లాంఛనాలతో రాజశేఖర్ దుస్తులు, జాతీయ జెండాను ఆయన తల్లిదండ్రులకు అందజేశారు. మరవీరుడి త్యాగానికి ఆలమూరు గ్రామం కన్నీటి వీడ్కోలు పలికింది.

ఈసందరంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ దేశరక్షణలో భాగంగా అమర జవాన్ రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు.వారి కుటుంబానికిప్రగాఢ సానుభూతి ని తెలియజేస్తూ,ప్రభుత్వం కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఆర్మీ అధికారులు మాట్లాడుతూ మంచి నైపుణ్యం కలిగిన జవాన్‌ను కోల్పోయామని తమ బాధను వ్యక్తం చేశారు.

# కష్టజీవుల వెన్నంటే ఎర్రజెండా

**– సిపిఐ నేతలు దేగా ప్రభాకర్,మన్నవ కృష్ణచైతన్య**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కష్టజీవుల వెన్నంటే ఎర్రజెండా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ పేర్కొన్నారు. సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ర్యాలీని దేగా ప్రభాకర్,జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నుండి పవర్ పేట,గన్ బజార్,ఫ్లై ఓవర్, పాత బస్టాండ్, బిర్లా భవన్, మెయిన్ బజార్, హెడ్ పోస్ట్ ఆఫీస్, ఓవర్ బ్రిడ్జి, ఫైర్ స్టేషన్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ పార్క్, ఆర్ఆర్ పేట మీదుగా సిపిఐ ఆఫీసుకు చేరుకుంది.ఈ బైక్ ర్యాలీని ఉద్దేశించి దేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం నాడు ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్నారని తెలిపారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సిపిఐ పోరాడిందని ఈ సందర్భంగా అనేకమంది జైళ్ళ పాలయ్యారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం చేసే దిశగా ప్రజలతోపాటు కార్మిక,కర్షక,విద్యార్థి యువజన సంఘాలకు పోరాటాలు నేర్పింది సిపిఐ అని అన్నారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య మాట్లాడుతూ దేశంలోని సంపద ప్రజలకు చెందాలనే ఉద్దేశంతో సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఎంతోమంది కమ్యూనిస్టులు అమరులయ్యారని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మతోన్మాదం జరిగిందని, రాజ్యాంగ మార్పునకు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు.ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అగ్ర భాగాన నిలబడి అనేక పోరాటాలలో త్యాగాలు చేసి అమరులైన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. ఈ బైక్ ర్యాలీలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు,ఏరియా సహాయ కార్యదర్శి కూరెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మి ఇందిరా, ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మి, గొర్లి స్వాతి,శాయిన అభిలాష్ కుమార్, కొండేటి రాంబాబు, మల్ల కనకదుర్గారావు, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్,శాస్త్రి,కుమార్, ప్రసాద్, దుర్గారావు, సురేష్, లీలా ప్రసాద్, జానకిరామ్, ఆర్టీసీ ఆదినారాయణ, మెకానికల్ శాఖ సభ్యులు ఉప్పులూరి కేశవరావు, అమర్, బేతా శంకర్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

## అగాపే ఆశిబాబు వితరణతో బాలునికి వీల్ చైర్ అందజేత



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** స్థానిక సూరవురాజు కాలనీలో ఆగాపే స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో వ్యవస్థాపకులు బిరుదుగడ్డ ఆశిబాబు వ్యక్తిగత వితరణతో బుట్టాయిగూడెం మండలం పులిరామన్నగూడెం గ్రామానికి చెందిన మాడి శ్రీను,శిరీష దంపతుల కుమారుడు 7 సంవత్సరాల వయసుగల శ్రీనితకు బుధవారం వీల్ చైర్ అందజేశారు. ఆగాపే విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ కార్యక్రమంలో ఆశిబాబు మాట్లాడుతూ పులిరామన్న గూడెంకు చెందిన శ్రీనిత విభిన్న ప్రతిభావంతునిగా సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి సోకడం ద్వారా కుమారుని తల్లి శిరీష వీల్ చైర్ అవసరమని శ్రీనివాసపురం జడ్పీ హైస్కూల్ తెలుగు పండిట్ బిరుదు గడ్డ నాగేశ్వరరావు దృష్టికి తీసుకురాగా వారి ద్వారా ఈ విషయం తెలుసుకొని ఆ బాలుడు శ్రీనితకు వీల్ చైర్ అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీకే ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గణిత ఆనంద్ ప్రసాద్, సంఘ సేవకులు కేవిఎల్ఎన్ ధన కుమార్, శ్రీనివాసపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎరిపే గంగాదేవి మాట్లాడుతూ ఆశి బాబు విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్న సహాయ సహకారాలు ఎంతో అమూల్యమైనవని ఈ కార్యక్రమాల నిర్వహణలో ఆశి బాబు మాతృమూర్తి కాంతమ్మ అందిస్తున్న సహాయాన్ని కొనియాడారు.బిరుదుగడ్డ నాగేశ్వరరావుకు శ్రీనిత తల్లి శిరీష, వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## వైయస్‌పాలెంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని యర్రంశెట్టి వారి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు,గ్రామస్తులు అమ్మే వాడిది బాధ్యత,కొనేవాడిది అధికారం అమ్మే వాడి దగ్గర నుండి డిజిటల్ రసీదు తీసుకోండి అని నినాదాలుతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీతో వినియోగదారులకు అవగాహన కల్పించారు. బుధవారం జరిగినఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ, వైయస్ బాబులు, పలువురు ప్రజా ప్రతి నిధులు, హై స్కూల్ హెడ్ మాస్టర్ పాలపర్తి శ్రీనివాస్, సైన్స్ మాస్టర్ శ్యామ్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ సభ్యులు 'చలసాని'కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ కు 2026 ఫిబ్రవరిలో జరుగుతున్న ఎన్నికలలో ప్రస్తుత బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కుమార్ తమ అభ్యర్థిత్వాన్ని బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా మంగళవారం ఏలూరు జిల్లా కోర్టులో న్యాయవాదులను కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి న్యాయవాదికి భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) ముద్రించిన నూతన చట్టాలకు సంబంధించిన పుస్తకము, క్యాలెండర్ ను అజయ్ కుమార్ అందజేశారు. ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోనే సీతారామరావు, హైకోర్టు న్యాయవాది చలసాని వెంకయ్య,ఐ ఏ ఎల్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రంగారావు,ఐఏ ఎల్ ఏలూరు జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు, పి పి శాస్త్రి, న్యాయవాదులు జిల్లెలమూడి ప్రసాద్, తదితర న్యాయవాదులు అజయ్ కుమార్‌తో పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం ఏలూరు బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ఐఏఎల్ ముద్రించిన 2026 డైరీ న్యాయవాదుల సమక్షంలో చలసాని అజయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే సీతారామరావు తదితరులు ఆవిష్కరించారు.

## జంగారెడ్డిగూడెం పోలీసుల వినూత్న తనిఖీలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** నేర నియంత్రణకు ట్రాఫిక్ నిబంధన లో అమలులో భాగంగా జంగారెడ్డిగూడెం పట్టణంలో బుధవారం పోలీసులు వినుత్న తనిఖీలు చేపట్టారు. స్థానిక ఏ ఎస్ పి సుస్మిత ఆర్ ఆదేశాల మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ ఎం.వి సుభాష్, ఎస్ఐ వీర ప్రసాద్,సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.తనిఖీల్లో భాగంగా నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనదారులను పోలీసులు గుర్తించారు. కేవలం జరిమానాలు విధించి వదిలివేయకుండా నిబంధనల పట్ల అవగాహన కల్పిస్తూ వాహనదారులతో అక్కడికక్కడే వారి వాహనాలను నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయించారు. పోలీసుల వినూత్న చర్యల పట్ల పట్టణ ప్రజల నుండి ప్రశంశలు వ్యక్తం అవుతున్నాయి. ఇది ఎలా ఉండగా నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే వాహన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని ఇన్స్పెక్టర్ సుభాష్ వాహనదారులను హెచ్చరించారు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను నేరస్తులు వినియోగించే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాలకి స్పష్టమైన నెంబర్ ప్లేటు ఉండటం తప్పనిసరి అని ఇన్స్పెక్టర్ ఎం.వి సుభాష్ స్పష్టం చేశారు.

## జంగారెడ్డిగూడెం రూరల్ టిడిపి నూతన కార్యవర్గం




**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్ :** టిడిపి జంగారెడ్డిగూడెం రూరల్ మండలానికి నూతన కమిటీని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఇటీవల ప్రకటించారు. మండల టిడిపి అధ్యక్షుడిగా కుక్కల మాధవరావు, ఉపాధ్యక్షులుగా గొల్లమండల శ్రీనివాసు,ప్రధాన కార్యదర్శిగా బూసా సత్యనారాయణ రెడ్డి, కార్యనిర్వాహణ కార్యదర్శులుగా ముమ్మిడి రాజేంద్ర,పులపాకుల ప్రసాద్,జోడాల శేఖర్,సహాయ కార్యదర్శులుగా పిచ్చుకల మునేశ్వరరావు,షేక్ సిలార్ బి, ఘంటా రామారావు,కోశాధికారి కనిగొల్ల నరసింహారావును నియమించి నట్లు మండల ప్రెసిడెంట్ కుక్కల మాధవరావు బుధవారం మేజర్ న్యూస్ ప్రతినిధికి తెలిపారు.

## వినియోగదారులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**జంగారెడ్డిగూడెం ,మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం డిజిటల్ యుగంలో అనేకరూపాల్లో మోసాలకు గురవు తున్నారని,వినియో గదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటం అత్యవసరం అని మండలం వినియోగదారులు కౌన్సిల్ అధ్యక్షులు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు కుక్కునూరి రామ చంద్రరావు అన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా స్థానిక మండల వినియోగదారుల కౌన్సిల్ ఆధ్వర్యంలో శ్రీరామచంద్ర డిగ్రీ కాలేజీ నందు కాలేజ్ ప్రిన్సిపల్ సూర్య కుమారి అధ్యక్షతన వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు జరిగింది.

కౌన్సిల్ అధ్యక్షులు రామచంద్రరావు తన ప్రసంగంతో నకిలీ ఉత్పత్తులు, మోసపూరిత ప్రకటనలు,నాణ్యత లేని సేవల కారణంగా వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారువినియోగదారుల కౌన్సిల్ ఉపాధ్యక్షులు ఆర్.భాస్కరరావు, కార్యదర్శి షేక్ హీరా హకీమ్, మండల సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వరరావు, కామర్స్ విభాగం అధినేత జి.నవీన్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు బాధ్యతలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పిసిహెచ్ రాంబాబు,వి.రాంబాబు పాల్గొన్నారు.

# శాంతి,సమాధానానికి ప్రతీక క్రిస్టమస్






**– న్యాయవాదులు న్యాయం,ధర్మం, సమాజం కోసం పాటుపడాలి : బిషప్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కోర్టు ఆవరణంలో మంగళవారం ఏలూరు బార్ అసోసియేషన్ క్రిస్టియన్ న్యాయవాదుల కమిటీ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి.సమావేశానికి పెరికె వరప్రసాదరావు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోస్ట్ రెవ.బిషప్ జయ రావు పొలిమేర ప్రసంగిస్తూ క్రిస్టమస్ అంటే శాంతి,సమాధానం అని,అందరూ సంతోషంగా ఉండాలని,న్యాయవాదులు న్యాయం కోసం ధర్మం కోసం సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు ఆయన క్రిస్మస్,నూతన సంవత్సరం,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ న్యాయవాది ,బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గొట్టుముక్కల రోనాల్డ్ రాజు మాట్లాడుతూ మొదటిసారిగా ఏలూరు బార్‌లో క్రిస్టమస్ పండుగ జరగటం ఆనందంగా ఉందని తెలిపారు.రోనాల్డ్ రాజు సతీమణి,న్యాయవాది జిసునీత క్రీస్తు వర్తమానాన్ని అందించారు ఏలూరు కేతడ్రల్ ఆర్.సి.యం చర్చ్ ఫాదర్ మైఖేల్,ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ బివి కృష్ణరెడ్డి, పీపీ వి నారాయణ,మహిళా కోర్టు ఏపీపీ కేదార్,ఏజీపీ జిల్లా శ్రీనివాసరావు,ఏజీపీ కలపాలరవి, ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం, వైస్ ప్రెసిడెంట్ కృష్ణారావు, మాజీ ప్రెసిడెంట్ అబ్బినేని విజయ్‌కుమార్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సి ఏపి ఆచార్యులు, సీనియర్ న్యాయవాది జిపి డేనియల్, మద్దాల గోపాల్, సీనియర్ న్యాయవాది రెడ్ క్రాస్ ఏలూరు సెక్రటరీ, క్రిస్టమస్ గ్రీటింగ్స్ అందజేశారు.ఈకార్యక్రమంలో లిటిల్ ల్యాంప్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పోతురాజు మేరీ తనూజ పిల్లల చేత కోలాటం ,కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు.

అనంతరం పెరికె ఫౌండేషన్ చైర్మన్ పెరికె వరప్రసాదరావు ఏలూరు బార్ అసోసియేషన్‌లో పనిచేసే స్టాఫ్‌కు వస్త్రాలు పంపిణీ చేశారు.అనంతరం బిషప్ జయ రావు క్యాండిలైట్ సర్వీస్,కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు నూతన సంవత్సరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.కొత్త చట్టాల మీద వచ్చిన బుక్స్‌ను బిషప్ న్యాయవాదులకు పంచారు క్రిస్మస్ డిన్నర్‌ని బివి కృష్ణారెడ్డి ఆతిధ్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వందలాదిమంది న్యాయవాదులు పాల్గొని క్రిస్టమస్ వేడుకలను జయప్రదం చేశారని పెరికె వరప్రసాదరావు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వీప్ చేయాలి



**– టీడీపీ జిల్లా అధ్యక్షులు బడేటి పిలుపు**

**ఏలూరు/ కామవరపుకోట,మేజర్‌న్యూస్:** వచ్చే యేడాది ఆరంభంలో జరిగే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కామవరపుకోట మండలంలో టీడీపీ స్వీప్ చేసేలా పార్టీ నాయకులు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని జిల్లాటీడీపీఅధ్యక్షులు,ఎమ్మెల్యేబడేటి చంటి పిలుపుఇచ్చారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు చంటిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ కోట మండలంలో స్థానిక ఎన్నికల్లో టీడీపీ నూటికి నూరు శాతం విజయాలు సాధించేలా అందరూ కలిసి పనిచేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ మాట్లాడుతూ బడేటి చంటి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాలో టీడీపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భంవిస్తుందని..చంటి లాంటి సౌమ్యుడికి జిల్లా పార్టీ అధ్యక్ష పదవి రావడం ముదావాహమన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ చంటికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్లు తూతాబాలు,ఘంటా మాధవరావు, సర్పంచ్‌లు గూడపాటి కేశవరావు, గోరింక దాసు, పసుమర్తి పార్థసారథితో పాటు గూడపాటి మధు,కంఠమనేని అంజిమూర్తి,తూతా లక్ష్మణరావు,టీ నర్సాపురం మండలం అధ్యక్షులు నాయుడు రామకృష్ణ,నాయకులు జయ్యవరపు శ్రీరామ్మూర్తి,చేకూరిఅంకమరావు,సాయిల సత్యనారాయణ,ఆకుమర్తి రామారావు,బేతినవెంకట్రావు,జుజ్జూరిబాబ్జి,వేముల హనుమంతరావు, వడ్లమూడి సత్యనారాయణ,అబ్బూరి సాయికృష్ణ, నెక్కలపూడి మల్లిఖార్జున రావు, బొప్పన వీరశేఖర్‌రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీస్తు చెప్పిన శాంతి సన్మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలి





**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,ఫాదర్ బాల**

**దెందులూరు,మేజర్ న్యూస్:** దెందులూరు మండలం ఆర్.సి.యం వేగవరం విచారణ పరిధిలోని చల్లపల్లి సంఘం ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సంఘస్తులకు విశ్వాసులకు ఎమ్మెల్యే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు చెప్పిన శాంతి సన్మార్గంలో ప్రతి ఒక్కరు పయనిస్తూ పరులకు సేవలు అందించాలని, గత ఏడాది క్రిస్మస్ నుంచి ఈ ఏడాది క్రిస్మస్ వరకు దెందులూరు నియోజకవర్గ పరిధిలో మరణించిన వారి కుటుంబాల్లో పండుగలు జరపరు కావున వారందరికీ కూడా ఈసారి క్రిస్మస్,న్యూ ఇయర్,సంక్రాంతికి తాను స్వయంగా చేయించి ప్రతి కుటుంబానికి కూడా కేజీ అరిసెలు స్వీటును,మరొక 1/2 కేజీ చెక్కలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి గ్రామంలో ఈ ఏడాది కాలంలో మరణించిన వారి కుటుంబాలకు సెమీ క్రిస్మస్ వేదికగా స్వీట్ హాటు కలిగిన కిట్లను వారికి అందజేసి, దెందులూరు నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి తాను ఎప్పుడూ కుటుంబ సభ్యుడిగా, ఒక పెద్ద కొడుకుగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని మరోసారి ఆయన నిరూపించుకున్నారు.ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను ఆశీర్వదిస్తూ ఫాదర్ బాల పలువురు గురువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## పర్యావరణ హితమైన పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

**– నూతన పారిశ్రామికవేత్తలకు జిల్లా కలెక్టర్ నాగరాణి సూచనలు**



**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. తొలుత గత సమావేశంలో తీసుకున్న చర్యల నివేదికను జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సమావేశంలో వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగాలలో అభివృద్ధి సంత ృప్తికరంగానే ఉన్నదని, పారిశ్రామికంగా అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు.జిల్లాలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని,నూతన పరిశ్రమల స్థాపనకు అనుమతులు,బ్యాంకు రుణాలు మంజూరు, మౌలిక వసతుల కల్పనలో అధికారులు ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ భూములు అందుబాటులో లేవని సాధ్యమైనంత వరకు నూతన పారిశ్రామికవేత్తలు సంబంధిత భూ యజమానుల భాగస్వామ్యంతో పరిశ్రమల స్థాపనకు ఆలోచన చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ రంగాలకు సంబంధించిన ఇన్వెస్టర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న పరిశ్రమల వివరాలు,కొత్తగా ప్రారంభించబోయే పరిశ్రమలు, వ్యాపారాలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది ఇన్వెస్టర్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖలను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా బయో డిగ్రేడబుల్ ప్లాంట్, డైరీ ఫార్మ్, ఫ్యాబ్రికేషన్ ఇన్వెస్ట్మెంట్, ప్లాస్టిక్ రీసైక్లబుల్ పెట్ బాటిల్స్, ఐస్ బ్లాక్స్ మేకింగ్ తదితర పరిశ్రమల వ్యవస్థాపకులతో వారు నెలకొల్పుచున్న పరిశ్రమల వివరాలను, పెట్టుబడులను, ఉద్యోగాల కల్పనను, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో పరిశ్రమల శాఖ ప్రగతి పై సమీక్షిస్తూ డిసెంబర్ 9,2025 నుండి డిసెంబర్ 24 వరకు వివిధ శాఖల అనుమతుల కోసం 1,117 ధరఖాస్తులు అండగా 916 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, నిర్ణీత గడువు లోపుగా ఉన్న మరో 201 ధరఖాస్తులు పరిష్కరించవలసి ఉందన్నారు. మిగిలిన అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమలు స్థాపించిన ఎమ్.ఎస్. ఎం. ఇలకు జనరల్ కేటగిరీలో పదిమందికి రూ.22,66,739లు,ఓబిసి క్యాటగిరిలో ఇద్దరికీ రూ.3,28,790లు ఇన్సెంటివ్‌ను మంజూరు చేయడం జరిగింది. పిఎంఈజీపి పథకం కింద 2025-26 సంవత్సరం డిసెంబర్ 23 వరకు యూనిట్ల స్థాపన మంజూరు కొరకు 112 దరఖాస్తులను బ్యాంకులకు పంపడం జరిగిందని,104 దరఖాస్తులను మంజూరు చేయడం జరిగిందన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 300 యూనిట్లను స్థాపించడం జరిగిందన్నారు. పారిశ్రామిక వేత్తలకు అవగాహన కల్పించేలా సెప్టెంబర్ రెండు నుండి డిసెంబర్ 18 వరకు 25 ర్యాంపు వర్క్ షాపులు నిర్వహించడం జరిగిందన్నారు.

అలాగే పెనుమంట్ర మండలం మల్లిపూడి ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు,నాబార్డ్ డీడీఎం ఎల్.నిషాంత్ చంద్ర,ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి,పర్యావరణ శాఖ సహాయ ఇంజనీర్ సంధ్య డయానా, ఎల్ డి ఎం.నాగేంద్ర ప్రసాద్,జిల్లా లేబర్ ఆఫీసర్ ఏ.లక్ష్మి, ఫిషరీస్ డి.ఓ వివేక్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి ఎన్.వి.అరుణ కుమారి,ఎఫ్ఏపిసిసిఐ ప్రతినిధి పి.రామచంద్రన్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాస రావు,తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం పూర్తి కావడానికి చురుగ్గా పనిచేయాలి



- అధికారులు,ఇంజనీరింగు నిపుణులు,నిర్మాణ ఏజెన్సీలకు సూచనలు
- టీమ్ లీడర్,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యోగేష్ పైతంకర్ పరిశీలన

**పోలవరం,మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు పనులను బుధవారం కేంద్ర బృందం టీమ్ లీడర్,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎక్స్-అఫీషియో అదనపు కార్యదర్శి యోగేష్ పైతంకర్ పరిశీలించారు.కేంద్రం బృందం టీమ్ లీడర్యోగేష్ పైతంకర్‌తో పాటు కేంద్ర బృందం సభ్యులు యం.రఘు రామ్, సి.వి.సుబ్బయ్య,యం.రమేష్ కుమార్, కె.శంకర్, యం.రవి,శివప్రసాదు, పోలవరం ప్రాజెక్టు ప్రతినిధులు, ఇంజనీరు బృందంతో కలసి పోలవరం యుఎస్‌సిడి 200 మీటర్ల దూరంలో బట్రెస్ తనిఖీ,గ్యాప్-1 యుఎస్‌డి వైపులా డి-హిల్, ఫిల్లర్ వేయడం,ఇసిఆర్ఎఫ్ ఆనకట్ట, డి-వాల్ దగ్గర కోట్ క్షే నేలల పరిశీలన. గి'హిల్ (గ్యాప్-1 గ్యాప్-2) అబ్యూట్‌మెంట్‌ల తనిఖీ, గ్యాప్-2 లో జరుగుతున్న దయాఫ్రమ్ గోడపనులు పరిశీలన, జి-హిల్ గ్యాప్-2 కుడి అబ్యూట్‌మె ఎవిడిసిఓ క్యూసి ల్యాబ్ తనిఖీ, కొనసాగుతున్న పనులపై ఎల్ఎ ఆర్ అండ్ ఆర్‌తో సహా డబ్ల్యూ ఆర్‌డి జిఓ ఎపి ద్వారా ప్రదర్శన, కొనసాగుతున్న పనులకు సంబంధించిన అంశాలుపైచర్చ, పవర్‌హౌస్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ప్రజెంటేషన్, కుడి కనెక్టివిటీలు జంట సొరంగాలు,తదితర పనులు కొనసాగుతున్న పనులను పరిశీలించి, ఇందుకు సంబంధించిన పనులు వివరాలు మ్యాప్లు, ఫోటో ఎగ్జిబిషను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం టీమ్ లీడరు యోగేష్ పైతంకర్ మాట్లాడుతూ ఆంధ్రుల జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టు పనులను సహచర బృందం సభ్యులు, కంపెనీ ప్రతినిధులు, ఇంజనీరు బృందంతో పరిశీలించామని తెలిపారు.పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసేవిధంగా అధికారులు ఇంజనీరింగు నిపుణులు,నిర్మాణ ఏజెన్సీలుమరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టు పరిధిలోని గ్యాప్ -1లో ప్రధాన డ్యామ్ రాక్ ఫిల్లింగ్ పనులు, గ్యాప్ -2 లో దయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు, కుడి కాలువ అనుసంధానం పనుల్లో భాగంగా జంట సొరంగాల్లో జరుగుతున్న క్లిష్టమైన లైనింగ్ పనులను స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నానని తెలిపారు. ఇంజనీరింగు బృందంచెప్పిన సమాధానాల కు, జరుగుతున్న పనులకు పూర్తి సంతృప్తి చెందానని అన్నారు. పూర్తిస్థాయి నివేదికలు కేంద్రప్రభుత్వానికి అందజేయుటం జరుగుతుందని తెలిపారు.కేంద్రం బృందం వెంట ఇయన్ సి కె.నరసింహ మూర్తి, మెగా సిజియం సతీష్, జియం గంగాధర రావు, సిఇ, క్యూసి శేషుబాబు, సిఇ పిపిఎ రమేష్, యస్ఇ ఆర్.రామచంద్ర రావు, యస్ఇ క్యూసి తిరుమల రావు,ఇఇలు డి.శ్రీనివాస్,బాలకృష్ణమూర్తి, ప్రేమచంద్ , నరసింహ రాజు, ఇంజనీరింగు బృందం, తదితరులు పాల్గొన్నారు.

## మెందా తుఫాన్ బాధితులకు రూ.1కోటి 12 లక్షలు అందజేసిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అంబేద్కర్ భవనంలో బుధవారం మొంథా తుఫాను బాధిత కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని స్నిడ్, ఐహెచ్‌హెచ్,స్టార్ట్ నెట్వర్క్ సంస్థల ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు.మొంథా తుఫాను వల్ల నష్టపోయిన 2,500 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.4,500 చొప్పున మొత్తం రూ.1కోటి12లక్షల 50వేలు విలువైన ఆర్థిక సహాయ చెక్కును ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ,మొంథా తుఫానుబాధితులకుసహాయం అందించిన సంస్థలను అభినందించి, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐవివి సత్య నారాయణ,పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు,బందెల రవీంద్ర,గంటా కృష్ణ ,పోలిశెట్టి నళిని,తోటా అరుణ ,వలవల సావిత్రి, ఒడుగు యేసు,కొల్లు జయరాజు, బల్ల హనుమంతు, పులపర్తి రాంబాబు ,పోలిశెట్టి సాంబ,బుల్లి రాజు నియోజవర్గ జనసేన,టిడిపి, బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్

- 470 చర్చిలకు క్రిస్మస్ కేకులు పంపిణీ : ఎమ్మెల్యే రాధాకృష్ణ



**తణుకు,మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ అని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తణుకు నియోజకవర్గంలోని సుమారు 470 మంది పాస్టర్లు, చర్చిలకు కేకులను బహుకరించి మాట్లాడారు. ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో నడుచుకుంటూ ఆయన బోధనలు ఆచరిస్తూ రాబోయే నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబం వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 9 వేల మంది పాస్టర్లకు రూ.5 వేలు చొప్పున దాదాపు రూ.75 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,మంత్రి నారా లోకేష్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండలంలో క్రిస్మస్ వేడుకలకు సర్వం సిద్ధం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండలంలో క్రిస్మస్ వేడుకలకు సర్వం సిద్ధమయ్యాయి.సర్వాంగ సుందరంగా చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించు కునేందుకు చర్చిల దగ్గర ఏర్పాట్లను పూర్తి చేశారు.ఆగిరిపల్లి మండలంలోని కనసానపల్లి గ్రామంలో సీఎస్ఐ చర్చి దగ్గర ఏర్పాటుచేసిన నక్షత్రం,క్రిస్మస్ ట్రీ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. విద్యుత్ దీప కాంతులతో చర్చిని సర్వాంగ సుందరంగా యూత్ సభ్యులు ముస్తాబు చేశారు.

## ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** భారతదేశ గడ్డపై మహోజ్వల పోరాటాల ,త్యాగాల చరిత్ర కలిగినది సీపీఐ అని ఆ పార్టీ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాల వేడుకలను సీపీఐ కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి.ప్రతి గ్రామ శాఖలో కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్‌కట్ చేస్తున్నారు. బుధవారం సీతారామనగరంలో శాఖా కార్యదర్శి కొమ్ము. హుస్సేన్ అధ్యక్షతన ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో సీపీఐ ఆవిర్భవం జరిగిందన్నారు.దోపిడీకి పాల్పడుతున్న వర్గాలకు వ్యతిరేకంగా మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అయితా.సురేష్ బాబు,మైసాక్షి. వెంకటా చారి,కురాకుల.బాబురావు, మడిపల్లి. రమణయ్య,పల్లెల.భిక్షం, వరసా.పాపారావు, ఎకో.సోమరాజు,నవీన్,వెంకట్, ఎర్రయ్య, ఉంగ, కంగాల. లక్ష్మీ పాల్గొన్నారు.

## విజేతలకు డిఎస్‌పి శ్రావణ్ కుమార్ అభినందనలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పోలీసు స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం మంగళవారం రాత్రి ముగిసింది. ఏలూరు సబ్ డివిజన్ పోలీస్ టీం క్రికెట్ ఫైనల్స్‌లో విజయం సాధించిన విషయం తెలిసిందే.ఏలూరు సబ్ డివిజన్‌లో పరుగు పందెం,టగ్ ఆఫ్‌వార్,క్రికెట్,హైజంప్,బ్యాడ్మింటన్, షార్ట్ పుట్, వంటి ఆటలలో పురుష ,మహిళా పోలీసు క్రీడాకారులు పథకాలు సాధించారు, ఏలూరు డిఎస్పిఆఫీసులో బుధవారం డిఎస్పీ శ్రావణ్ కుమార్ వీరిని ప్రత్యేకంగా అభినందించారు.గత కొన్నేళ్లుగా టగ్ ఆఫ్ వార్‌లో సివిల్ పోలీసులపై, టెక్నికల్ టీం (ఏ ఆర్) విజయం సాధిస్తూనే ఉంది ఈసారి ఏలూరు సబ్ డివిజన్ టీం వీరిపై విజయం సాధించింది.సబ్ డివిజన్ మహిళా పోలీసు క్రీడాకారులు కూడా ఈ స్పోర్ట్స్ మీట్లో తమ సత్తా చాటారు.

# దెబ్బతిన్న రహదారులను పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలో ఉన్న పాడైన రోడ్లు, పుంత రోడ్లను నూతన నిర్మాణం, పునర్నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వ విప్,బొలిశెట్టి శ్రీనివాస్ పలు ప్రాంతాలను పరిశీలించారు. ఎఫ్సీఐ కాలనీ రోడ్డు నంబర్ 6 ఎదురుగా ఉన్న బాపూజీ పుంత రోడ్డు బ్రాందీ షాపు వరకూ ఉన్న రోడ్డును పరిశీలించారు. అక్కడి నుంచి బ్రాందీ షాపు నుంచి హిందూ శ్మశానవాటిక మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి వరకూ వెళ్లే రోడ్డును కూడా పరిశీలించారు. సత్యవతి నగర్ చెట్ల రోడ్డులో పంపుల చెరువు దగ్గరలో ఉన్న అపార్మెంట్ కు వెళ్లే రోడ్డును పట్టణంలో పాడైన రోడ్లను ఆయన పరిశీలించారు. పరిశీలించిన రోడ్లకు మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

జడ్పీ స్కూల్ గ్రౌండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా ఆయన అధికారులు, నాయకులతో కలిసి పర్యవేక్షించారు.ఇక్కడి అభివృద్ధి పనులు అన్నిటికీ సుమారు రెండు కోట్లు నిధులు అవసరం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ భాగస్వామ్యం కోసం అభ్యర్థించనున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన రఘు, తోట రాజా,మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, పిడుగు రామ్మోహన్ బ్రదర్, రామ్ లక్ష్మణ్, అడ్డగర్ల సురేష్, ఎన్ వి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు..

# గంజాయి,మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలి : ఎస్.ఎఫ్.ఐ ,డి.వై.ఎఫ్.ఐ




**పెనుగొండ ,మేజర్ న్యూస్:** విద్యార్థులు,యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసే" డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువజనులు, ప్రజానీకమంతా ఐక్యంగా పోరాడాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.ఎన్ శర్మ పిలుపునిచ్చారు.నెల్లూరు జిల్లా డ్రగ్స్ మాఫియా చేతుల్లో అమరుడైన నెల్లూరు జిల్లా మాజి డి వై ఎఫ్ ఐ నాయకుడు, ప్రజా కళాకారుడు, కె. పెంచలయ్య మ ృతికి నిరసనగా బుధవారం ఎస్.ఎఫ్. ఐ, డి.వై.ఎఫ్.ఐ కమిటీల ఆధ్వర్యంలో పెనుగొండలో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు డ్రగ్స్ గంజాయి మాఫియా ను అరికట్టాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత విద్యార్థులు స్థానిక ఎస్.వి.కె.పి కళాశాల నుండి కన్యకా పరమేశ్వరి గుడి, గాంధీ బొమ్మల సెంటర్ మీదుగా చెరుకువాడ రాజీవ్ గాంధీ పార్క్ వరకూ ర్యాలీ చేసి మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఎఫ్.ఐ పెనుగొండ మండల కమిటీ నాయకులు ఎస్. శ్రీనివాస్ అధ్యకత వహించారు. అనంతరం సభలో విద్యార్థులను ఉద్దేశించి ఈశ్వర్, శర్మలు మాట్లాడుతూ సమాజ వ్యతిరేకులు, ప్రగతి నిరోధక రాజకీయశక్తులు, డ్రగ్స్ మాఫియా, ముఠాలుగా ఏర్పడి పట్టణాల నుండి పల్లెలు గ్రామీణ ప్రాంతాల వరకూ విస్తరించి యువతను, పెడత్రోవ పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.డ్రగ్స్ వ్యతిరేక పోరాటం లో అమరుడైన పెంచలయ్య మ ృతి చెంది దాదాపు నెల కావస్తున్నా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, హెూమ్ మంత్రి అనిత లు ఇప్పటివరకు కనీసం పెంచలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించకపోవడం శోచనీయమని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెంచలయ్య కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం, పెంచలయ్య భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ నాయకులు జి.గణేష్, షేక్.ఖలీఫ్, ఎస్.దుర్గా ప్రసాద్, బి.లోకేష్, కె.ప్రమోద్,భరణి రాజు, కె.మణికంఠ స్వామి, కె రాకేష్ కుమార్,బి.మణికంఠ, మాజీ డి.వై.ఎఫ్.ఐ నాయకులు ఎస్. వెంకటేశ్వరావు, పి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ నేలటూరి సత్యన్నారాయణ మృతి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** జీలుగుమిల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేలటూరి సత్యనారాయణ (పిచ్చన్న 60) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు.గత 25 ఏళ్లుగా వివిధ ప్రముఖ టీవీ ఛానళ్లు, పలు పత్రికలలో పని చేశారు. జర్నలిస్టుగా ఎన్నో ప్రజా సమస్యలు వెలికి తీసి పరిష్కారానికి కృషి చేసిన ఘనత సత్యనారాయణకు ఉంది.గత మూడేళ్లగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అనారోగ్యం పాలయ్యారు. మంగళవారం ఆయన ఆరోగ్యం మరింత క్షీణించి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.

మృతుడు సత్యనారాయణకు వివాహితులైన కుమారుడు రాము, కుమార్తెశిరీష,భార్య లక్ష్మీకాంతం ఉన్నారు.స్థానికంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు 'పిచ్చన్న'గా ఆప్యాయంగా ప్రేమగా పిలిచే సత్యనారాయణ అకాల మరణం చెందటం మీడియాకు తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు. మృతుడు సత్యనారాయణ భౌతిక కాయనికి పలువురు జర్నలిస్టులు నివాళులర్పించారు. అందరితో కలివిడిగా ఉండే పిచ్చన్న మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.అందరిలో ఒకడిగా ఉండేవాడని ప్రతి నోట ఒకటే మాట.

# రామకోటి సప్తాహ మహెూత్సవాలకు ఏర్పాట్లు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని లక్కవరం శ్రీరామ మందిరంలో 97వ రామకోటి మహెూత్సవాలు గురువారం నుండి ప్రారంభమవుతున్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని శ్రీరామచంద్ర ప్రార్ధన సమాజం కన్వీనర్ తడికమళ్ళ గోపాలరావు తెలిపారు.

ఈ సందరరేగా ఉత్సవ కమిటీ గ్రామస్తులు సప్తాహ మహెూత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు.

సప్తాహ మహెూత్సవాల సందర్భంగా ఈ నెల 31 వరకు జరగనున్న వివిధ పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను సవివరంగా గోపాలరావు తెలిపారు.

# జనసంద్రంగా మారిన హస్తకళల శాఖ ఎగ్జిబిషన్





**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** కేంద్ర హస్తకళల శాఖ ఆధ్వర్యంలో మండలంలో రుస్తుం బాధ పంచాయతీ ఐ ఎల్ టి సి లో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్అండ్ సేల్ జనసంద్రంగా మారింది. ఈనెల 20 నుండి బుధవారం వరకు నిర్వహించారు. ఆఖరు రోజు కావటంతో పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. వివిధ కళాశాలలు, హై స్కూల్ నుండి విద్యార్థులు కూడా హాజరై తిలకించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సాంప్రదాయ హస్త కళలు, గ ృహోపకరణాలు, అలంకరణ వస్తువులు తదితర 15 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు స్టాల్స్ నిర్వహించారు. సాయంత్రం అయ్యేసరికి ప్రాంగణమంతా జనంతో కిక్కిరిసిపోయింది.

మొగల్తూరు రోడ్ నుండి ఐఎల్ టి సి వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులు నియంత్రించారు.

నిర్వాహకులు ఆశించిన దానికన్నా ఎక్కువమంది స్టాల్స్ను తిలకించి, కొనుగోలు చేసి నట్లు చెప్తున్నారు.ఏర్పాట్లను హస్తకళల శాఖ ప్రతినిధులతో పాటు ఐఎల్టిసి కన్వీనర్ కలవుకొలను నాగ తులసి రావు పర్యవేక్షించారు.

## పులుల గణనలో అటవీ శాఖ ఉద్యోగులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్ :** పులులు గణనలో అటవీ శాఖ ఉద్యోగులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏలూరు డిఎఫ్ఓ సివి సందీప్ రెడ్డి తెలిపారు. ఏలూరు జిల్లా అటవీ శాఖ అధికారి అధ్యక్షతన ఆల్ ఇండియా టైగర్ ఎస్టియేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో జిల్లా అటవీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జంగారెడ్డిగూడెం టౌన్ హాలులో జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న డి ఎఫ్ ఓ పందిప్ రెడ్డి మాట్లాడుతూ పులుల గణనలో ట్రాక్ కెమెరాలు ఎలా అమర్చాలి వాటి పనితీరు, వన్యప్రాణుల గణన వాటి వివరాలు ఎలా సేకరించాలి తదితర అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సబ్ డిఎఫ్ఓ వెంకట సుబ్బయ్య,జంగారెడ్డిగూడెం రేంజ్ ఆఫీసర్ వి.దుర్గా కుమార్ బాబు, రేంజ్ ఆఫీసర్లు జంగారెడ్డిగూడెం, పోలవరం, కుక్కునూరు ఎస్ కె.వల్లి,కె.కృష్ణ కుమారి,టి. సత్యనారాయణ, కె.హరి గోపాల్,వి.భాను ప్రకాష్,డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నుండి సాయి కృష్ణ ,వారి సిబ్బంది పాల్గొన్నారు.

## కాండం తొలిచే పురుగుతో మొక్కజొన్న పంటకు నష్టం



**కామవరపుకోట, మేజర్న్యూస్:** మొక్కజొన్న పంటలో కాండం తొలిచే పురుగు పంటను నాశనం చేస్తుందని.. ఇందుకోసం సరైన పంట సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఏవో ముత్యాలరావు సూచించారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో కామవరపుకోట, వీరిశెట్టిగూడెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలోనే మొక్కజొన్న పంట పరిశీలించి ప్రస్తుతం పంట విత్తనం నాటే దశనుంచి 30 రోజులలో ఉందని..ఈ టైంలో కాండం తొలిచే పరుగు పంటను ఆశిస్తుందన్నారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే ఇమామెక్టిన్ బెంజాయేట్ 5 ఎస్జి మందు 100 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయడం లేదా క్లోరంట్రానిలిప్రోల్ 80 మిల్లీమీటర్లు, ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అవసరం మేరకే రసాయనిక ఎరువులు వినియోగించాలని సూచించారు.

## అందుబాటులో యూరియా : ఏఓ పోసరావు



**కొయ్యలగూడెం రూరల్ , మేజర్ న్యూస్ :** మండల కేంద్రంగా రైతులకు యూరియా అందుబాటులో ఉన్నదని ఈ పంట నమోదు చేసుకుని అవసరమైన పంటలకు మాత్రమే ఎరువులు పొందాలని మండల వ్యవసాయ అధికారి కే.వీ.ఎన్. పోసరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంగా 1100 ఎకరాల్లో మొక్కజొన్న, 4800 ఎకరాల్లో పొగాకు పంటలను రైతులు వేయడం జరిగిందని అన్నారు. మండలం మొత్తం 580 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు లైసెన్స్ కలిగినటువంటి షాపుల వద్ద ఎరువులను కొనుగోలు చేయాలని ,షాపు యజమానులు ఎరువులతో పాటు ఏ విధమైన రసాయన మందులను తీసుకునేలా ఒత్తిడికి గురి చేస్తే సంబంధిత కార్యాలయం వద్ద తెలియపరచాలన్నారు.పురుగు మందులు,ఎరువులను, విత్తనాలను ,కొనుగోలు చేసిన షాపుల వద్ద బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని .నాణ్యత కలిగిన విత్తనాలను రైతులు కొనుగోలు చేయాలని నకిలీ విత్తనాలను తీసుకొని నమ్మే మోసపోవద్దని రైతులకు తెలిపారు.

# రంగబాబు ఆస్తికి సంబంధించి ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరగలేదు

– విలేకర్ల సమావేశంలో ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ వీరవల్లి సురేష్ వెల్లడి



**ఉండి,మేజర్ న్యూస్:** ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము నందు ఏలూరి రంగబాబు అతని కుటుంబ సభ్యులకు సంబంధించిన ఎటువంటి ఆస్తి బదలాయింపులు జరగలేదని ఉండి ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ వీరవల్లి సురేష్ అన్నారు. బుధవారం ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలూరు రంగబాబు అనే వ్యక్తి ఉండి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం చిన్న గొల్లవానిపాలెం గ్రామంలోని తన ఆస్తిని గుట్టుచప్పుడు కాకుండా ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దొంగ రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రంగబాబు చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తున్నామని రంగబాబు అతని కుటుంబ సభ్యుల ఆస్తులు కృష్ణాజిల్లా బంటుమిల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో ఉన్నాయని చిన్న గొల్లవాని పాలెం గ్రామంలోని ఈ దిగువ చూపబడిన సర్వే నంబర్లు 478,479, 480, 481, 483,435/1, 416,417/3, 419/2, 431/1, 463/1ఎ, 455/2,454/2,504,395/1,422/1,500,417/4, సర్వే నంబర్లు రంగబాబు కు అతని కుటుంబ సభ్యులకు 36 ఎకరాల ఆస్తి ఉందని ఈ ఆస్తికి సంబంధించి ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎటువంటి ఆస్తి లావాదేవీలు గాని రిజిస్ట్రేషన్ గాని జరగలేదని వారు తెలియజేశారు.రంగబాబుకు ఇదే విషయాన్ని ఎన్ని మార్లు తెలియజేసినను సదరు వ్యక్తి పట్టించుకోవడంలేదని తెలిపారు.కాని ఆయన ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద తిష్ట వేసుకుని కూర్చుంటున్నాడని అందువల్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే ప్రజానీకానికి ఇబ్బందికరంగా ఉంటుందని వారు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన ఆస్తి కోర్టు పరిధిలో ఉందని దానిపై ఎవరు ఎటువంటి లావాదేవీలు చేయడానికి సరిపోరని ఇదే విషయాన్ని పలుమార్లు రంగబాబుకు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు.అతనికి భూమిపై ఏ విధమైన రిజిస్ట్రేషన్ జరిగి ఉండలేదని ధ్రువీకరిస్తున్నామని ఆయన తెలియజేశారు.

## మట్టి రవాణాకు అనుమతులు తప్పనిసరి : తాసిల్దార్ నాగరాజు




**కొయ్యలగూడెం రూరల్ , మేజర్ న్యూస్ :** అక్రమ మట్టి తవ్వకాలు జరిపిన యెడల వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడతాయని కొయ్యలగూడెం మండల తాసిల్దార్ ఎన్. నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో,తవ్వకాలను నిర్వహిస్తున్నటువంటి జెసిబిని మట్టితో ఉన్నలారీని , అదుపులోకి తీసుకున్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి బోడిగూడెం గ్రామపంచాయతీ పరిధి ఉట్ల గూడెం గ్రామ శివారులో తవ్వకాలు నిర్వహిస్తున్నారు అని రాబడిన సమాచారం తో మంగళవారం రాత్రి వాహనాలను అదుపులోకి తీసుకునీ స్థానిక పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. మట్టి తొలకలు నిర్వహించే వ్యక్తులు కార్యాలయం వద్ద అధికారులకు సరైన పత్రాలు చూపించి అనుమతులు పొందాలని తెలియజేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే మట్టి తోలకానికి అనుమతులు ఉంటాయని తెలియజేశారు. అనుమతులు లేనియెడల చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని అన్నారు.

# యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నరసాపురం,మేజర్న్యూస్:** యూటీఎఫ్ పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళ వారం రాత్రి ఎస్ఆర్ పోలిశెట్టి హోమ్లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.మాణిక్యాల రావు, గౌరవ అధ్యక్షుడిగా వై.బి. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్వీ చంద్రకుమార్, ట్రెజరర్గా ఎం.సుధీర్ బాబు, సహ అధ్యక్షురాలు బి.సూర్య కుమారి ,సహ అధ్యక్షులు కె.జగ్గరాజు ఎన్నికయ్యారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపి మూర్తి నూతన కార్యవర్గాన్ని అభినందించారు .ఈ సందర్భం గా గోపి మూర్తి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలతో పాటు కార్మిక కర్షక సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని, ముఖ్యంగా యుటిఎఫ్ అభివృద్ధికి పాటుపడాల ని దిశా నిర్దేశించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉపాధ్యాయ ఉద్యమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఎం.నాగులపల్లిలో అలరించిన సెమీ క్రిస్టమస్ సంబరాలు



**ద్వారకాతిరుమల,మేజర్న్యూస్:** మండలంలోని ఎం.నాగులపల్లి అంగన్వాడీ కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనముగా నిర్వహించారు. ముందుగా అంగన్వాడీ కేంద్రాన్ని శుభ్రపరిచి బెలూన్స్తో అలంకరిం చారు. చిన్నారులతో నృత్యాలు చేయించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచారు.

## చిన్న గోపురంలో ప్రత్యేక పూజలు



**పాలకొల్లు , మేజర్ న్యూస్:** శ్రీఅష్టభుజలక్ష్మీ నారాయణ స్వామి. (చిన్న గోపురం)వారి సన్నిధిలో శ్రీధను ర్మాసవ్రత మహో త్సవములలో భాగంగా తొమ్మిదవ రోజున ఆలయ అర్చకులు కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని మాధవ స్వామిగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహిం చారు.శ్రీమాన్ రంగనాధ స్వామి వారు తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణా ధికారి బిరుదుకోట శంకర్,ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను,ట్రస్టు బోర్డు సభ్యులు మల్లవోలు సురేష్, మైగాపుల పద్మజ, గోనేటి నాగ లీల ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజేటి రాంబాబు,మద్దుల లక్ష్మి ఏర్పాట్లు చేశారు.

## ఏలూరు జిల్లా శెట్టి బలిజ సంఘ వైస్ ప్రెసిడెంట్గా జుత్తిగ



**ద్వారకతిరుమల,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా శెట్టి బలిజ సంక్షేమ సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా శెట్టి బలిజ సంఘ అధ్యక్షులు పంపన అంజిబాబు ఆధ్వర్యంలో నేరెళ్ల రాజా కళ్యాణ మండపంలో నిర్వహించారు.ముఖ్యఅతిథిగా కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులు తో ప్రమాణస్వీకారం చేయించారు. ఏలూరు పరిసర ప్రాంతాల శెట్టిబలి సంక్షేమ సంఘ 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందించారు.ఆయన మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం అన్నింట సముచిత న్యాయం చేస్తుందని వివరించారు. నూతన కార్యవర్గ సభ్యులు ఆయనను దృశ్యాలువాతో సన్మానించారు.ఏలూరు జిల్లా శెట్టిబలిజ సంఘ వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన జుత్తిగ శ్రీనివాసు కు సుభాష్ చేతుల మీదగా నియమత పత్రాన్ని అందించారు.ఈ క్రమంలో యిశ్శం వరప్రసాద్, కేత శ్రీనివాస్, పీతాని నాగరాజు, జుత్తిగ పోతురాజు, జుత్తిగ ఆది విష్ణు, జుత్తిగ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్లు గడిచినా మారని గ్రంథాలయ భవనం బోర్డు



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** జిల్లాలు మారి ఏళ్లు గడిచినప్పటికీ ఆ ప్రభుత్వ కార్యాలయం బోర్డు మారక పోవడం విడ్డూర ంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. చాట్రాయి మండలం గతంలో కృష్ణాజిల్లాలో ఉండేది. గత వైసిపి ప్రభుత్వంలో చాట్రాయి మండలం ఏలూరు జిల్లాలో చేర్చబడింది. అయితే చాట్రాయి మండలంలోని చనుబండ గ్రామంలో ఉన్న గ్రంథాలయ భవనం పై కృష్ణా? జిల్లా గ్రంథాలయ సంస్థ, శాఖ గ్రంథాలయం అని నేటికి దర్శనమిస్తుంది. ఈ బోర్డు చూసినవారు చాట్రాయి మండలం ఏలూరు జిల్లాలో చేర్చబడిందా లేదా అనే సందిగ్ధంలో పడవలసి వస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రంథాలయ భవనం వద్ద ఉన్న జిల్లా పాత పేరు స్థానంలో ఏలూరు జిల్లాగా మార్పు చేయాలని పలువురు కోరుతున్నారు.

# బాదంపూడి మత్స్య సంవర్ధన శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

– జిల్లా మత్స్య శాఖ అధికారి బి.రాజ్ కుమార్

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఉంగుటూరు మండలం బాదంపూడి లోని దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుటకు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారి బి.రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని వారికీ, మత్స్యకారులు,యువకులు,జాలరులు సహకార సంఘాల సభ్యులు,చేపల పెంపకం నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు,షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ఈ శిక్షణ పొందుటకు అర్హులన్నారు. ఉపకార వేతనములు లేకుండా 20 సీట్లు ఉన్నయని, దరఖాస్తుదారులకు ఈ నెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు బాదంపూడిలోని మత్స్య శాఖ సహాయ సంచాలకులు వారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరపబడునని,ఎంపికైన వారి పేర్లు అదేరోజు సాయంత్రం 4 గంటల తరువాత కార్యాలయం నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు.శిక్షణా కాలం 2026 జనవరి 1తేదీ నుండి 31వ తేదీ వరకు 3 నెలలపాటు ఉంటుందన్నారు.5వ తరగతి ఆపైనచదువుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని,వయస్సు 18 నుండి 30 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. సహాయ పరిశీలకులు, మత్స్య శాఖ హోదాకు తగ్గకుండా మత్స్య శాఖ అధికార్ల నుండి పొందిన అనుభవం సర్టిఫికెట్లు దరఖాస్తుతో జతపరిచి పంపాలన్నారు. పూర్తి బయో డేటా వివరాలతో దరఖాస్తును ఈ నెల 30వ తేదీ లోగా సహాయ సంచాలకులు,మత్స్య శాఖ, బాదంపూడి,ఉంగుటూరు మండలం వారికి పంపాలన్నారు.ఇంటర్వ్యూ హాజరు అయ్యే వారు ఒరిజినల్ సర్టిఫికెట్స్తో హాజరు కావాలని ఆయన తెలియజేసారు. ఇతర వివరాలకు మత్స్య సహాయ సంచలకులు, బాదంపూడి (సెల్ నెంబర్ 9573337484) లేదా మత్స్యఅభివృద్ధి అధికారి, బాదంపూడి–1 (సెల్ నెంబర్ 7286993033), బాదంపూడి–2 (సెల్ నెంబర్ 9492337469) వారిని సంప్రతించాలని జిల్లా మత్స్య శాఖాధికారి రాజ్ కుమార్ తెలియజేసారు.

# రూ.1కోటి 50 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులు



**పాలకొల్లు,మేజర్న్యూస్:** ఎద్ల బజారునుండి పెనుమదం మలుపు వరకు రూ.1కోటి 50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులు జరుగు తున్నాయి, కొందరు ఆక తాయిలు కాంట్రాక్టర్లు ను ఇబ్బంది పెట్టే విధంగా జనరేటర్లో ఉన్న బ్యాటరీలను ఎత్తుకు వెళ్ళిపోవడం,పనులకు ఆటంకం కు పాల్పడుతున్నారని వాపోతున్నారు, పోలీసులకు ఫిర్యాదు చేశామని నాణ్యత ప్రమాణాలతో నిర్మిస్తున్న రోడ్డును ధ్వంసం చేయాలని కొందరు అల్లరిమోకలు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు, ఆర్ అండ్ బి జేఈ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి,

# నేరాల నివారణలో రాజీ పడొద్దు : జిల్లా ఎస్పీ నయీం అస్మి



**భీమవరం/తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్., బుధవారం తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో సమగ్ర నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్ డివిజన్ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తులో పురోగతి ,భవిష్యత్ కార్యాచరణ పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేరాల నివారణ,ప్రజల రక్షణ విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,పోలీసు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు ,మైనర్ల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, వారిపై జరిగే అకృత్యాల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని, నిందితుల కు త్వరితగతిన శిక్ష పడేలా పక్కా ఆధారాలతో దర్యాప్తు సాగించాలని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని, గంజాయి మరియు ఇతర డ్రగ్స్ సరఫరా, వినియోగంపై ఉక్కుపాదం మోపుతూ యువత వీటి బారిన పడకుండా నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ సూచించారు. నేర పరిశోధన లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రాముఖ్యతను జిల్లా ఎస్పీ నొక్కి చెప్పారు. ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాల సంఖ్యను గణనీయంగా పెంచి, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని,సైబర్ నేరాలు మరియు సోషల్ మీడియా అంశాలపై స్పందిస్తూ, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి.భీమారావు, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ జీ శత జయంతి దీపోత్సవం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** భారత రత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకల సందర్భంగా బుధవారం రాత్రి స్థానిక ఆశ్రమం హాస్పిటల్ వద్ద ఉన్న వాజ్‌పేయి కాంస్య విగ్రహం వద్ద బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, పలువురు బిజెపి నేతలు శ్రేణులు దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి అటల్ జీకి ఘన నివాళులర్పించారు. ?ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి భారత రాజకీయ వ్యవస్థకే ఒక ధ్రువతార అని, ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశాభివృద్ధికి బలమైన పునాదులు వేశాయని కొనియాడారు. నేటి తరం నాయకులకు ఆయన జీవితం ఒకగొప్ప స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, నాయకులు కాట్నేని కృష్ణ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్




**ఢిల్లీ /ఏలూరు,మేజర్ న్యూస్ :** విశ్వమానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణా మయుడు, ప్రేమ మూర్తి క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గంలోని క్రైస్తవులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ ప్రేమ, సేవ,త్యాగం, క్షమ, కరుణ వంటి అత్యుత్తమ జీవన మార్గాలను మానవ జాతికి అందించి, ఇతరుల కోసం జీవించడం అనే గొప్ప సందేశాన్ని నేర్పిన క్రీస్తు జన్మదినం ఎంతో పవిత్రమైనదన్నారు.మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయని అవి అందరికీ ఆచరణీయమని ఎంపి పేర్కొన్నారు.ఈ సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి చేస్తున్న కృషిని ఎంపీ గుర్తు చేశారు. క్రిస్టియన్ సోదరులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నిటినీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ క్రిస్మస్ పండుగ క్రైస్తవులందరి జీవితాలతో పాటు,పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## పరిహారం పంపిణీలో వివాదం

**– బాయికాట్ చేసిన మునిసిపల్ చైర్ పర్సన్**



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ఇటీవల నరసాపురం ప్రాంతంలో సంభవించిన మెందా తుఫాన్ లో నష్టపోయిన 2,500 మందికి రూ. 1కోటి 12లక్షలు పరిహారంగా ఓ స్వచ్ఛంద సంస్థ అందజేసింది. స్థానిక అంబేద్కర్ భవనంలో బుధవారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, ఇతర వైసీపీ నాయకులను కూడా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆహ్వానించారు. కాగా పరిహారం పంపిణీ చేసే వేదిక పైకి మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణను ఆహ్వానించలేదు. దీంతో వైసీపీ శ్రేణులు ఆగ్రహానికి గురయ్యారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో పాటు,ముఖ్యఅతిథిగా ఉన్న ఎమ్మెల్యే నాయకర్‌ను కూడా వారు నిలదీసే ప్రయత్నం చేశారు. ప్రోటోకాల్ పాటించకుండా కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని స్టేజి ఎదురుగా ఉండి అడిగారు.చైర్ పర్సన్ కూడా ఇది పార్టీ కార్యక్రమం కాదని నిర్వాహకులకు ప్రోటోకాల్ తెలియదా అంటూ ఆగ్రహంగా మాట్లాడారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు పెండ్ర వీరన్న తదితరులు నిర్వహణ తీరును తప్పుపట్టారు. అనంతరం కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు.వారితోపాటు వైసీపీ కి చెందిన కార్యకర్తలు సభ నుండి బయటికి వెళ్లిపోయారు.

## ఛాంబర్స్‌లో వ్యక్తిత్వ వికాసం కెరియర్ గైడెన్స్‌పై అవగాహన



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక బిఆర్ఆర్ అండ్ జికెఆర్ చాంబర్స్ డిగ్రీ పీజీ కళాశాలలో బుధవారం డిగ్రీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. డైరెక్టర్, హెచ్ఆర్డి సెంటర్,శ్రీ వైన్ కళాశాల ప్రొఫెసర్ సిహెచ్. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈయన మాట్లాడుతూ నేడు ప్రపంచ యావత్తు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని సరైన మార్గాన్ని ఎంచుకోవాలంటే ప్రముఖుల ఉపన్యాసాల ద్వారా అది సాధ్యమవునని అన్నారు.ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాస్ రావుని సత్కరించారు,

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు ,సెక్రెటరీ కేసీతారామరాజు , ట్రెజరర్ ఆర్.ప్రవీణ్ భాను ,అకాడమీకు అడ్వైజర్స్ డాక్టర్ ఏబిఎస్ మూర్తి,నందుల సీతారామరావు, ఆధ్యాపకులు ప్రసన్న నాగదేవి,రాము,జానకిరామయ్య, రవికుమార్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

## క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శం

**– ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారన్నారు. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శమన్నారు.యేసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడని, గొప్ప శాంతి దూత అని కొనియాడారు.శత్రువులను సైతం క్షమించమని చెప్పిన కరుణామూర్తి యేసు క్రీస్తు అని తెలిపారు. ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని క్రైస్తవ సోదర సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా,ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆమె కోరారు.

## రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పార్థసారధి



**నూజివీడు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి క్రిస్టమస్ సందర్భంగా బుధవారం రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా యేసయ్య చల్లని దీవెనలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. రాష్ట్ర ప్రజలంతా ఐక్యతతో జీవించి సోదర భావంతో ఉండాలని అన్నారు. మన దేశం లౌకిక సామ్యవాద దేశం అని, అన్ని మతాలు వారు విభిన్న సంస్కృతులు వారు కలిసి మెలసి అన్నదమ్ముల్లా జీవించాలని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆ యేసయ్య ఆశీర్వాదంతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని, ప్రేమా, ఆప్యాయతలతో కలిగి జీవించాలని ఆకాంక్షించారు.

## క్రిస్మస్ సందర్భంగా దర్శకులు ఖాజావలి దంపతులకు సత్కారం



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు శ్రీరామ్ నగర్ బెనీల చర్చ్ దగ్గర నందుల రారాజు, దర్శకులు, స్టేట్ డిపార్ట్మెంట్ లో ఆడిటర్ గా పనిచేసిన ఖాజావలి దంపతులను మానూరు ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేర ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు నాగ తోట సునందకుమారి దంపతులు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఘనంగా సన్మానించారు.శాలువాతో, దండలు పుష్పగుచ్ఛం తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీయన్ని ఓల్డ్ హెూం మేజ్, సిస్టర్స్ సుపీరియర్ ఆరోగ్యమే రీ, జెన్సి, రిటైర్డ్ ఉపాధ్యాయులు అందే శ్రీనివాస్, గంగా పార్వతి, ఉపాధ్యాయురాలు తాలాడ అరుణ ఫణి కుమార్, కనికెళ్ళి.సువర్ణ రాజు, అందే. వేణు కీర్తన, ఉమా ప్రీతి, ప్రమోద్ బఫీ, కుటుంబ సభ్యులు పాల్గొని ఆరాధన, పాటలతో ముగించారు.